క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



వన్‌టౌన్ పోలీసు స్టేషన్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి

భీమవరం: పట్టణంలోని భీమవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి మజ్జిగ, మంచి నీటి చలివేంద్రాన్ని శనివారం భీమవరం డీఎస్పీ వి నారాయణస్వామిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా సంస్థలు, దాతల సహకారంతో వివిధ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను, ఎస్ఐ ఎం. వెంకటేశ్వరరావు, సేవాసంస్థ కన్వీనర్ అల్లు శ్రీనివాస్, మానవతా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు బుద్ధరాజు వెంకటపతి రాజు, కారుమూరి నర్సింహమూర్తి (బాబు), సర్వోదయ మండలి కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు, కలిగొట్ల గోపాలశర్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలు

భీమవరం: విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని గ్రంథాలయాధికారి ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ జూన్ 7వ తేదీ వరకు నిర్వహించే ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలు నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు ఈ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామన్నారు

ఆదిత్య స్కూల్లో విద్యార్థులకు సత్కారం



భీమవరంలో ఆదిత్య స్కూల్లో విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన భీమవరం ఆదిత్య స్కూల్ విద్యార్థులను స్కూల్ యాజమాన్యం శనివారం అభినందన సత్కారం నిర్వహించారు. పబ్లిక్ పరీక్షల్లో జి మనస్విని 592, టి లక్ష్మీప్రశీధ 588, ఎస్‌డి అయూబ్ 587, బి పౌర్ణమి 586, జె కార్తీకదేవి 586, వై హర్షిత 578 మార్కులతో ప్రతిభ కనబర్చగా వారికి స్కూల్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణంరాజు శాలువ కప్పి, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులు టెన్త్‌లో సాధించిన విజయానికి గుర్తింపునిస్తూ మరిన్ని విజయాలు సాధించడానికి ప్రోత్సహంగా చిరు సన్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి శ్రీనివాస్, హౌసింగ్ బోర్డు కాలనీ బ్రాంచ్ ప్రిన్సిపల్ కెవి సత్యనారయణ, బి యుగసుధ తదితరులు పాల్గొన్నారు.

30న నరసాపురం కౌన్సిల్ సమావేశం

నరసాపురం: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అజెండాలోని అంశాలు, వార్డుల్లో నెలకొన్న సమస్యలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. సభ్యులు విధిగా హాజరుకావాలని చెప్పారు.

చెరువులను పూర్తిస్థాయిలో నింపుకోవాలి

నరసాపురం రూరల్: తాగునీటి వాడకం, పశువుల చెరువులను అన్నింటినీ పూర్తి స్థాయిలో నింపుకోవాలని నీటిపారుదల శాఖ డీఈ సీహెచ్‌వీవీఎస్ సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే పంట చేలకు పూర్తిస్థాయిలో నీరు అందించామన్నారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటున్నందున చెరువులన్నింటినీ పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఆయన సూచించారు. తీరప్రాంత గ్రామాల్లోని భారీ తాగునీటి ప్రాజెక్టులైన లక్ష్మణేశ్వరం, తూర్పుతాళ్లు, మొగల్తూరు, రుస్తుంబాద తదితర ప్రాజెక్టులతో పాటు గ్రామాల్లోని తాగునీటి చెరువులను కూడా ఇప్పటికే నింపామని, ఇంకా ఎక్కడైనా పూర్తిస్థాయిలో నింపాల్సి ఉంటే వెంటనే నింపుకోవాలని ఆదేశించారు.

రెండు పూటలా మంచినీటి సరఫరా

నరసాపురం: వేసవి ముగిసే వరకూ పట్టణ వాసులకు రెండు పూటలా సమృద్ధిగా మంచి నీటి సరఫరా చేయడానికి తగిన ఏర్పాట్లు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. మంచినీటి చెరువును పూర్తిస్థాయిలో నింపామన్నారు. కాలువలు కట్టేసే సమయానికి చెరువునిండా నీరు నింపామని చెప్పారు. రెండు పూటలా కుళాయిల ద్వారా నీటి సరఫరా చేయడానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామన్నారు.

పేద కుటుంబాల్లో మంచి మార్పు

- జగనన్న ఐదేళ్ల పాలనలో సాకారం
- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చాం
- ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



దెయ్యాలతిప్పలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల

భీమవరం అర్బన్: జగనన్న ఐదేళ్ల పాలనలో పేద కుటుంబాల్లో మార్పులు జరిగాయని భీమవరం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని శనివారం సాయంత్రం కోమటితిప్ప నార్త్, దెయ్యాలతిప్ప, నాగిడి పాలెం, దిరుసుమర్రు, యనమదుర్రు గ్రామాల మీదుగా నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలతో కలిసి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రతి 50 కుటుంబాలకు వలంటీర్‌ను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల లబ్ధిని గడపవద్దకు చేరువ చేశారన్నారు. అంతేకాకుండా ఆర్‌బీకే సెంటర్లు ద్వారా వ్యవసాయంలో రైతులకు సాంకేతిక మెళకువలు సాగులో అధిక దిగుబడి సాధించే విధంగా చర్యలు తీసుకున్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు ద్వారా ఆరోగ్య శ్రీ, 108, 104 సేవలే కాకుండా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించారన్నారు. అలాగే అమ్మ ఒడి, రైతు భరోసా, డ్వాక్రా, రైతు రుణమాఫీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, 40 సంవత్సరాల నుంచి 60 మధ్య మహిళలకు రూ. 18 వేల750, కాపు మహిళలకు రూ. 15 వేలు ఇలా ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారన్నారు. చంద్రబాబు 2014లో నెరవేరని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. 2019 లో మళ్లీ ప్రజలను ఏమార్చేందుకు పసుపు కుంకుమ కింద మహిళలకు రూ. 10 వేలు ఇచ్చిన 23 సీట్లకే పరిమితం చేశారన్నారు. ఇప్పుడు 2024 సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న జనాధారణను చూసి ఒంటరిగా ఎదుర్కోనలేకి బీజేపీ, జనసేనతో జతకట్టాడన్నారు. ప్రజలు చంద్రబాబును నమ్మేస్థితిలో లేరన్నారు. 2004 నుంచి 2009 వరకు 2019 నుంచి 2024లోనే తన హయాంలో నియోజకవర్గం అభివృద్ధి చెందిదన్నారు. పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా 2004లో 130 ఎకరాలు సేకరించడం జరిగిందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు 52 ఎకరాలు సేకరించానన్నారు. 700 మందికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. 2019లో 100 పడకల ఆస్పత్రికోసం రూ. 16 కోట్లు విలువ చేసే 4 ఎకరాల భూమిని సొంతంగా కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఇచ్చానన్నారు. పట్టణంలో సుమారు రూ. 130 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ట్రాఫిక్ సమస్య తీర్చేందుకు 5 చోట్ల అండర్ టన్నెల్స్ నిర్మించామన్నారు. రూ. 20 కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందజేసేందుకు పైపులైన్‌లు ఏర్పాటు చేశామన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేశామన్నారు. నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వమని సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, రాష్ట్ర క్రిస్టియన్, మైనారిటీ సెల్ ఛైర్మన్ మేడిది జాన్సన్; సర్పంచ్‌లు అల్లూరి శ్రీహరి రాజు, తిరుమాని శ్రీనివాస్, నాగిడి నారాయణస్వామి, కోళ్ల బాలకృష్ణ, బూరబత్తుల రామ్మూర్తి, తిరుమల విజయరామ్, అల్లూరి కృష్ణంరాజు, కలిదిండి ఫణిరాజు, మురళీకృష్ణంరాజు, జల్లా కొండయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దెత్తున పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగన్ ధ్యేయం



ఆకివీడు: వైఎస్సార్ సెంటర్‌లో పీవీఎల్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ నేతలు, అభిమానులు



ఉండి: బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న పీవీఎల్, పార్టీ శ్రేణులు



ఆకివీడు: మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆకివీడు: ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయమని వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. స్థానిక నగర పంచాయతీలోని అన్ని వార్డుల్లో ఆయన శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పీవీఎల్‌కు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పలుచోట్ల మహిళలు హారతులు పట్టారు. గజమాలలు వేసి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలో పలు సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, వాటి లబ్ధిని మరింత పెంచుతూ తీసుకున్న నిర్ణయం హర్షణీయమని అన్నారు. కాపునేస్తం, చేయూత, ఈబీసీ నేస్తం, అమ్మ ఒడి, పింఛన్ పథకాల సొమ్మును పెంచుతూ తీసుకున్న నిర్ణయం భవిష్యత్‌లో పేదలకు మరింత ఉపయోగకరమన్నారు. ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం సంతోషదాయకమని అన్నారు. రైతు భరోసా పథకం సొమ్మును పెంచడం ద్వారా రైతులకు, కౌలు రైతులకు మరింత ఉపయోగకరంగా ఉంటాయన్నారు. 50 శాతంకు పైగా దళితులున్న గ్రామాల్ని దళిత గ్రామాలుగా ఏర్పాటు చేయడం ద్వారా దళితులే పరిపాలకులుగా ఉంటారని పీవీఎల్ చెప్పారు. దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. జగన్ విడుదల చేసిన రెండవ మేనిఫెస్టో అన్ని వర్గాల అభివృద్ధికి భరోసాగా ఉంటుందని ఆకాంక్షించారు. జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలు స్వాగతిస్తున్నారని, దానిని అమలుజేయడంపై పూర్తి నమ్మకంతో ఉన్నారని పీవీఎల్ నరసింహరాజు చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, పట్టణ కమిటీ అధ్యక్షుడు అంబటి రమేష్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్‌కుమార్, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, నగర పంచాయతీ వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ.మస్తాన్‌వలీ, జీ.ధనరాజు, గుండా సుందరరామనాయుడు, కుంకట్ల సత్యనారాయణ, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీవీఎల్‌కు అపూర్వ స్వాగతం

ఉండి: మండలంలోని ఉండి, ఎన్నార్పీ అగ్రహారం గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజుకు ఆయా గ్రామాల్లో అపూర్వ స్వాగతం లభించింది. మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు కుమారుడు వర్మ, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ సంద్ర వీరన్న, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణ రాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌లు గులిపల్లి అచ్చారావు, కొరపాటి అనిత ప్రచారంలో పాల్గొని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే జగన్‌మోహన్‌రెడ్డిలా నీతి, నిజాయితీలతో పేదల పక్షాన నిలబడి పనిచేసిన నాయకుడెవ్వరూ లేరని అన్నారు. అందుకే జగన్ అంటే ప్రజలకు అభిమానం అని, వైఎస్సార్‌సీపీ విజయానికి స్వచ్ఛందంగా కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, సర్పంచ్ కమతం సౌజన్యబెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, అగ్రహారం సర్పంచ్ సూరవరపు కనకదుర్గ వెంకచార్యులు, గలావిల్లి ధనుంజయ, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు రణస్తుల మహంకాళి, యేడిద వెంకటేశ్వరరావు, కరిమెరక చంద్రరావు, కరిమెరక మల్లిఖార్జున, కరిమెరక శివనాగరాజు, మునుకోలు సింహాచలం, వి మాణిక్యాలరావు, రాయి సతీష్, అంగర రాంబాబు, శేషాద్రి శ్రీను, బడుగు బాలాజీ, యండగండి సర్పంచ్ గోటులమండ చినకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెదఅమిరంలో ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పీవీఎల్

కాళ్ల: గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ పాలనలోనే పెదఅమిరం గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి ఆయన పెదఅమిరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పీవీఎల్‌కు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీ రహదారులు, డ్రెయిన్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామ కృష్ణంరాజు, ఉప సర్పంచ్ జవ్వాది కిషోర్, గొట్టుముక్కల రామకృష్ణంరాజు, సుబ్బరాజు, బిరుదుగడ్డ గంగాధర్, సాగిరాజు హరివర్మ, బిరుదుగడ్డ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో బీసీలకు ప్రాధాన్యత



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఉమాబాల, వేదికపై ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

భీమవరం: గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అందువల్లనే అనేకమందికి రాజకీయంగా ఉన్నతస్థితి లభిస్తోందని నరసాపురం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల అన్నారు. భీమవరంలోని పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆత్మీయసమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌తో కలసి ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉమాబాల మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా బీసీ మహిళగా ముఖ్యమంత్రి ఇచ్చిన అవకాశాన్ని బీసీలంతా ఐక్యంగా వినియోగించుకోవల్సిన అవసరముందన్నారు. విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తనశాయశక్తుల కృషిచేస్తానన్నారు. మే 13వ తేదిన జరిగే ఎన్నికల్లో నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా తనను, భీమవరం అసెంబ్లీ అభ్యర్థిగా గ్రంధి శ్రీనివాస్‌ను అత్యధికమెజార్టీలో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు తోట భోగయ్య, పంతం వెంకట సతీష్, కామన నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితులకు జగన్ అండ

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో అన్ని వర్గాల వారి సంక్షేమం, అభ్యున్నతికి పాటుపడిందని నరసాపురం పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ గల్ఫ్ ప్రతినిది నేతల జయరాజు పేర్కొన్నారు. పొట్టకూటికోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటే గతంలో నేతలు సరిగా పట్టించుకునేవారు కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గల్ఫ్ బాధితుల సమస్యలు పరిష్కరించడంలో ముందున్నారని చెప్పారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో గల్ఫ్‌లో ఉన్న వారి కుటుంబాల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని వివరించారు.

జగన్ మార్కు మేనిఫెస్టో ఇది



పేదల అభివృద్ధికి మరో ఛాలెంజ్‌గా జగన్ మేనిఫెస్టో విడుదల చేశారు. చెప్పాడంటే చేస్తాడంతే అన్నట్టుగానే జగన్ పరిపాలన కొనసాగింది. ఒడిదుడుకుల్ని తట్టుకుని పేదల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఫలిస్తుంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు మేనిఫెస్టోలో పెద్ద పీట వేయడం అభినందనీయం. సంక్షేమ పథకాల సొమ్మును పెంచుతూ విడుదల చేసిన మేనిఫెస్టో జగన్ మార్కుగా నిలుస్తుంది. తీర ప్రాంత అభివృద్ధికి, పోర్టులకు అధిక ప్రాధాన్యతనివ్వడం అభినందనీయం. మేనిఫెస్టోని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య పవిత్ర గ్రంథంగా భావించాలి.

– తోట రంగారావు, ఆకివీడు

మేనిఫెస్టో చాలా బాగుంది



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మేనిఫెస్టో చాలా బాగుంది. 2019 మాదిరిగానే ఇప్పుడు కూడా రైతులకు మేలు జరిగేలా రైతు భరోసా ఆర్థిక సహాయం పెంపు చేయడం సంతోషం. అలాగే చేయూత, పెన్షన్ పెంపు పథకాలు కూడా పేద ప్రజలకు ఆదుకునే విధంగా ఉన్నాయి. 2019 నుంచి ఐదేళ్లపాటు రైతులను అన్ని విధాల ఆయన ఆదుకున్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల అందరికీ ఎంతో భరోసాగా ఉంటాయి. చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. మళ్లీ ఇప్పుడు ఇస్తున్న హామీలపై నమ్మకం లేదు.

బి రాంబాబు, రైతు, కొండేపూడి

వైఎస్సార్ చేయూత రెట్టింపు...



వైఎస్సార్ చేయూత పథకం మొత్తాన్ని రెట్టింపు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మ్యానిఫెస్టోలో ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. 45 నుంచి 60 సంవత్సరాల్లోపు ఎస్సీ మహిళలకు సీఎం జగన్ తాజాగా ప్రకటించిన మ్యానిఫెస్టోలో రూ. 1.50 లక్షలకు పెంచడం ఎస్సీ వర్గాలు ఆర్థికంగా బలపడనున్నారు.

కొల్లాటి ఆంజనేయులు, ఆక్వా రైతు, దొంగపిండి

నేడు పీవీఎల్ ప్రచారం

ఉండి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం 7 నుంచి ఉండి మండలం చినపుల్లేరు, పెదపుల్లేరు, వాండ్రం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.